Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 100 | W ednesday 19.03.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 100 | బుధవారం 19. 03. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

## ముగిసిన పోసాని...
# సీఐడీ కస్టడీ విచారణ



గుంటూరు, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** గతంలో ప్రతిపక్ష నేతలపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన కేసులో అరెస్టయిన ప్రముఖ నటుడు పోసాని కృష్ణ మురళి కస్టడీలోకి తీసుకుని చేపట్టిన విచారణ పూర్తయింది. దాదాపు నాలుగు గంటలపాటు ఈ విచారణ సాగింది. ఈ విచారణ తర్వాత జీజీహెచ్‌లో పోసానికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ తర్వాత జిల్లా జైలుకు తరలించారు అయితే పోసానిని మరోసారి కస్టడీ విచారణకు తీసుకోవాలని సీఐడీ భావిస్తున్నట్లు సమాచారం. ఇక పోసాని బెయిల్ పిటిషన్ బుధవారానికి కోర్టు వాయిదా వేసింది. పోసాని కృష్ణమురళిని కస్టడీకి అనుమతిస్తూ గుంటూరు ఆరో అదనపు జూనియర్ సివిల్ న్యాయస్థానం సోమవారం ఉత్తర్వులు మిగతా 2 లో

## మరోసారి విజయసాయికి...
# సీఐడీ నోటీసులు



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** మాజీ ఎంపీ విజయ సాయి రెడ్డికి మంగళగిరి సీఐడీ అధికారులు మరో సారి నోటీసులు ఇచ్చారు ఈ నెల 25వ తేదీన విజయసాయి రెడ్డి మళ్లీ విచారణకు రావాలని నోటీసులో తెలిపారు. కాకినాడ సీ పోర్ట్, సెజ్ వ్యవహారంలో గత బుధవారం విచారణకు సీఐడీ అధికారులు పిలిచిన విషయం తెలిసిందే. విజయ వాడ సీఐడీ కార్యాలయంలో 5 గంటల పాటు విజయసాయి రెడ్డిని విచారణ చేశారు. అవసరమైతే మళ్లీ రావాలని సీఐడీ అధికారులు చెప్పారు. ఆ మేరకు విజయసాయి రెడ్డికి సీఐడీ అధికారులు మళ్లీ నోటీస్‌లు జారీ చేశారు. కాగా..కాకినాడ సీపోర్టు ప్రైవేటు లిమిటెడ్ అధిపతి కేవీ రావు నుంచి అక్రమంగా వాటాలను బదిలీ చేసుకున్నారన్న ఆరోపణలపై విజయసాయిరెడ్డిని గతంలో మంగళగిరి సీఐడీ పోలీసులు మిగతా 2 లో

## కుంభమేళాలో భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు...
# ఆవిష్కృతమయ్యాయి



### భారత్ శక్తిని ప్రపంచం మొత్తం చూసింది..
### కుంభమేళా విజయంపై ప్రధాని మోదీ
### ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన మ్యాస్ట్రో ఇళయరాజా
### సింఫనీ వివరాలను ప్రధాని మోదీకి వివరించిన ఇళయరాజా
### ఇళయరాజాకు అభినందనలు తెలిపిన ప్రధాని మోదీ


న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** అందరి సహకారంతో మహా కుంభమేళా విజయవంతమైందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రపంచం మొత్తం భారత దేశ శక్తిని చూసిందని కొనియాడారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం లోక్‌సభలో ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా కుంభమేళాను విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం అందరి కృషి ఫలితం అని మోదీ అన్నారు. 'మహాకుంభమేళా విజయం అందరూ కలిసికట్టుగా చేసిన కృషి ఫలితం. భారత్ గొప్పతనాన్ని మహాకుంభ్ రూపంలో ప్రపంచం మొత్తం చూసింది. మహా కుంభ్‌లో జాతీయ మేల్కొలుపును మనం చూశాం. ఇది కొత్త విజయాలకు ప్రేరణనిస్తుంది. మన సామర్థ్యంపై ఉన్న అనుమానాలను కుంభమేళా పటాపంచలు చేసింది. కుంభమేళాలో భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు ఆవిష్కృతమయ్యాయి. ఇది దేశ ప్రజల విజయం. కుంభమేళా ప్రజల్లో ఆధ్యాత్మిక స్ఫూర్తిని పెంచింది. ఈ చారిత్రాత్మక ఘట్టం భవిష్యత్తు తరాలకు ఉదాహరణగా నిలుస్తుంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 45 రోజులపాటూ సాగిన ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారని మోదీ తెలిపారు. రాజకీయ, సినీ, మిగతా 2 లో

## యాదగిరిగుట్ట ఆలయానికి...
# ధర్మకర్తల మండలి ఏర్పాటు

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
### 18 మంది సభ్యులతో వైటీడీ ట్రస్టు బోర్డు ఏర్పాటు
### వారికి జీతభత్యాలు ఉండవన్న మంత్రి కొండా సురేఖ
### ఐఏఎస్ అధికారి ఈవోగా వ్యవహరిస్తారని వెల్లడి

హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** యాదగిరిగుట్ట ఆలయానికి ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. దేవాదాయ చట్ట సవరణ బిల్లుపై శాసనసభలో చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పద్దెనిమిది మంది సభ్యులతో యాదగిరిగుట్ట ట్రస్టు బోర్డు మిగతా 2 లో





## ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరకు...
# తీసుకెళ్లారు

### వాట్సప్ గవర్నెన్సుపై లోకేష్

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** వాట్సప్ గవర్నెన్స్‌పై ఏపీ శానససనసభలో లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ పటేల్ పట్వారీ వ్యవస్థను రూపుమాపి ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరకు తీసుకెళ్లారని.. చంద్రబాబు పౌరసేవలను ఈసేవగా మార్చి ప్రజల వద్దకు పాలన తీసుకెళ్లారని తెలిపారు. పాదయాత్ర ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పూర్తిగా అర్థం చేసుకున్నామన్నారు. ప్రభుత్వం నుంచి సేవలు అందుకోవాలంటే చేతులు కట్టుకుని నిల్చున్న పరిస్థితి ప్రజలదన్నారు. అందుకే సులభతరంగా పౌరసేవలు అందాలని సంకల్పించుకున్నామని చెప్పారు. మంగళగిరిలో ఓ ఎంపీపీ కుల ధృవీకరణ పత్రం అడిగితే గత ప్రభుత్వ హయాంలో వేధించారని.. అప్పుడే ప్రజలకు అత్యంత సులువుగా సర్టిఫికెట్లు జారీ చేసేలా మిగతా 2 లో

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు...
# శాసనసభ ఆమోదం

### ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ
### 59 ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా విభజన
### ఆయా గ్రూపులకు వేర్వేరు రిజర్వేషన్లు కల్పించేలా బిల్లు

హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** తెలంగాణ శాసనసభ ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించింది. 59 ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరిస్తూ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. గ్రూపు-1లోని అత్యంత వెనుకబడిన 15 కులాలకు 1 శాతం రిజర్వేషన్, మాదిగలు మిగతా 2 లో



## పవన్ కల్యాణ్‌కు బొత్స...
# అప్యాయ పలకరింపు

### అసెంబ్లీ సభ్యుల ఫోటో సెషన్
### స్పీకర్, సీఎం, డిప్యూటీ సీఎంలతో క్లిక్
### ముందుగా ఎమ్మెల్యేలతో ఆ తర్వాత ఎమ్మెల్సీలతో
### అసెంబ్లీ ఆవరణలో అరకు కాఫీ స్టాల్ ప్రారంభం

వెలగపూడి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఏపీ అసెంబ్లీ ప్రాంగణంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఫొటో సెషన్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం మిగతా 2 లో



# సంపాదకీయం

## వెల్ కమ్ టూ సునీత....

సునీతా విలియమ్స్.. ఇప్పుడు ప్రపంచం మొత్తం ఆమె రాక కోసం ఎదురుచూస్తోంది. వారం రోజుల కోసమని అంతరిక్షంలోకి వెళ్లిన ఆమె.. 9 నెలల తర్వాత భూమి మీదకు రానున్నారు. ఐఎస్ఎస్‌తో.. నాసా క్రూ–10 మిషన్ డాకింగ్ ప్రక్రియ కూడా విజయవంతమైంది. దాదాపు 300 రోజుల తర్వాత ఆవిడ తిరిగి వచ్చారు గతేడాది అంతరిక్షంలోకి వెళ్లిన సునీత విలియమ్స్.. దాదాపు 300 రోజుల తర్వాత దివి నుంచి భువికి తిరిగిరానున్నారు. ఆమె రాక కోసం.. ఈ భూగోళమంతా ఎదురుచూస్తోంది. ఆవిడని తిరిగి రప్పించేందుకు.. నాసా చేపట్టిన క్రూ–10 మిషన్ డాకింగ్ ప్రక్రియ సైతం విజయవంతమైంది. అస్ట్రోనాట్స్.. కొత్త క్రూకు వెల్‌కమ్ చెప్పారు. ప్రస్తుతం ఐఎస్ఎస్‌లో 11 మంది అస్ట్రోనాట్స్ ఉన్నారు. 2 రోజుల పాటు హ్యాండోవర్ ప్రక్రియ పూర్తి కావడంతో బుధవారం సునీత విలియమ్స్.. భూమి మీదకు చేరుకున్నారు.సునీత విలియమ్స్.. అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారత సంతతి మహిళ. వ్యోమనౌకలో తలెత్తిన లోపాలతో.. ఆమె 9 నెలలుగా పైనే ఉండిపోయారు. గతేడాది జూన్ 5న సునీత అంతరిక్షంలోకి వెళ్లారు. తిరిగి అదే నెలలో భూమి మీదకు తిరిగి రావాల్సి ఉంది. కానీ.. అది జరగలేదు. సునీత స్పేస్‌లోకి వెళ్లి.. 280 రోజులు దాటింది. భూకక్ష్యకు సుమారు 400 కిలోమీటర్ల ఎత్తున ఉన్న ఇంటర్నేషనల్ స్పేస్ సెంటర్‌కి.. సునీతను, ఆమె సహ వ్యోమగామి బుచ్ విల్మోర్‌ని.. బోయింగ్ స్టార్‌లైనర్ విజయవంతంగా తీసుకెళ్లింది.వారిని అక్కడ దించేసిన తర్వాత.. అది పనిచేయడం మానేసింది. నాసా టీమ్ భూమి మీద నుంచి స్టార్‌లైనర్‌కు చేసిన రిపేర్లు కూడా పనిచేయలేదు. అలా.. వారం రోజుల కోసం వెళ్లి.. నెలల పాటు అంతరిక్షంలోనే ఉండిపోయిన సునీత విలియమ్స్.. ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ క్రూ–10 వ్యోమ నౌకను స్పేస్‌లోకి పంపారుసునీత స్పేస్ ఎపిసోడ్‌లో గమ్మత్తైన విషయం ఏమిటంటే.. స్టార్ లైనర్ స్పేస్ షిప్‌ని టెస్ట్ చేసేందుకు వెళ్లిన సునీత, విల్మోర్.. అదే స్టార్ లైనర్ పనిచేయకపోవడంతో.. అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. ఇప్పుడు.. వాళ్లిద్దరూ క్షేమంగా భూమి మీదకు దిగి రావాలని అంతా కోరుకుంటున్నారు. నెలల పాటు అంతరిక్షంలోనే ఉండిపోవడం వల్ల.. సునీత ఆరోగ్య కాస్త క్షీణించింది. ఆవిడ బరువు తగ్గిపోయినట్లుగా తెలుస్తోంది. అంతరిక్షంలో పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారని.. అందువల్ల బలహీనంగా కనిపిస్తున్నారని చెబుతున్నారు. దీర్ఘకాలంలో అంతరిక్షంలో ఉన్నవారికి.. స్పేస్ ఎనీమియా వస్తుంది. మైక్రో గ్రావిటీకి గురై.. ఎర్ర రక్తకణాల క్షీణత ఎక్కువగా ఉంటుందని వైద్య నిపుణులు అంటున్నారు. అయితే.. ఇప్పటివరకు రిలీజైన ప్రతి ఫోటోలో.. సునీత ఆత్మవిశ్వాసంతో.. చిరునవ్వుతో కనిపించారు.అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన వ్యోమగాములను ఎలాగైనా భూమిపైకి తీసుకురావాలని నాసా విశ్వ ప్రయత్నాలు చేసింది. ప్రతిసారి ఏదో ఒక ఆటంకం ఏర్పడి.. పోస్ట్ పోన్ అవుతూ వచ్చింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ పగ్గాలు చేపట్టాక.. సునీతా విలియమ్స్, విల్మోర్‌ని.. భూమిపైకి తీసుకొచ్చే బాధ్యతను.. స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌కు అప్పగించారు. దాంతో.. వారి రాకపై ఓ క్లారిటీ వచ్చింది. మార్చి 19న నాసా క్రూ–10 మిషన్ ద్వారా.. వాళ్లిద్దరూ తిరిగి భూమికి వచ్చారు.9 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత.. ఎన్నో అనుమానాలని పటాపంచలు చేస్తూ.. సునీత, విల్మోర్ భూమిపై కాలు మోపనున్నారు. సునీతా విలియమ్స్ భారతీయ మూలాలున్న మహిళ. ఆమె తండ్రి గుజరాతీ. తల్లి ఉర్సులిన్ స్లోవేనియన్ మహిళ. సునీత అంతరిక్షంలోకి వెళ్లడం ఇది మూడోసారి. కానీ.. ఆవిడ గతంలో ఎప్పుడూ ఇన్ని రోజుల పాటు అంతరిక్షంలో ఉండలేదు. ఇప్పుడు ఆవిడ క్షేమంగా భూమిపైకి తిరిగి రావాలని అంతా కోరుకుంటున్నారు.

ఎంత ఎత్తుకు ఎదిగినా.. మూలాల్ని మర్చిపోవద్దంటారు. ఈ విషయంలో.. సునీత విలియమ్స్ అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. భారతీయ మూలాలున్న ఆమె.. మన సంస్కృతిని, ఆధ్యాత్మికతను మర్చిపోలేదు. అంతరిక్షంలోకి వెళ్లినా.. భారతీయత గొప్పదనాన్ని చాటారు. ఇండియన్ యూత్‌కు.. స్ఫూర్తిగా నిలిచారు.అమెరికాలో పుట్టి పెరిగినా.. సునీతా విలియమ్స్ ఎప్పుడూ తన సాంస్కృతిక వారసత్వాన్ని మర్చిపోలేదు. ప్రతి మిషన్‌లో.. ఆమె తన భారతీయతని చాటే ప్రయత్నం చేసింది. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కి భగవద్గీతను తీసుకెళ్లినా.. స్పేస్‌లోనే దీపావళిని జరుపుకున్నా.. ఆమె తన భారతీయ వారసత్వం పట్ల ఉన్న గౌరవాన్ని.. అనేక విధాలు ప్రదర్శించారు. బోయింగ్ స్టార్‌లైనర్‌లో అంతరిక్షంలోకి వెళ్లేటప్పుడు.. సమోసాలను తీసుకెళ్లారు.తనకెంతో ఇష్టమైన భారతీయ వంటకాల పట్ల.. ఆమెకున్న ప్రేమను వ్యక్తం చేశారు. అంతరిక్షంలో సునీతకు మరపురాని అనుభవం ఏదైనా ఉందంటే.. స్పేస్ స్టేషన్‌లో దీపావళి జరుపుకోవడమే. భారత్ నుంచి వలసెళ్లిన తన తండ్రిని గుర్తు చేసుకుంటూ.. దీపావళి జరుపుకున్నారు. భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులో దీపావళిని జరుపుకోవడం వల్ల.. భారతీయ వారసత్వంతో ఆమెకున్న కనెక్షన్ ఎంత గొప్పదో అందరికీ అర్థమైంది. సాంస్కృతిక మూలాల్ని.. ఆమె ఎప్పటికీ మర్చిపోదనే విషయం.. అప్పుడే తెలిసింది.సునీతా విలియమ్స్.. తన జీవితంలో ముఖ్యమైన మార్గదర్శకాలుగా ఉన్న భగవద్గీతని సైతం అంతరిక్షంలోకి తీసుకెళ్లారు. అందులోని బోధనలు.. ఆమెకు బలాన్ని, ఓదార్పును అందించాయని తెలిపారు. స్పేస్ స్టేషన్‌లో.. ఈ పవిత్ర గ్రంథాలు ఆమెకు శాంతిని చేకూర్చాయి. విశ్వంలోని సుదూర ప్రాంతాల్లోనూ లోతుగా పాతుకుపోయిన ఆధ్యాత్మికత.. ఎలాంటి మార్గదర్శకత్వాన్ని అందించగలదో సునీత చూపించారు. తన కెరీర్ అంతటా.. సునీత ఎంతోమంది భారతీయ యువతకు స్ఫూర్తిగా నిలిచారు. ఆమె సక్సెస్ స్టోరీ.. చాలా మందికి సైన్స్, టెక్నాలజీ, అంతరిక్ష పరిశోధనల్లో కెరీర్ కొనసాగించేందుకు ప్రేరణనిచ్చింది. యువత.. తమని తాము బలంగా నమ్మలని.. అత్యున్నత శిఖరాలు చేరుకోవాలని ప్రోత్సహించారు. సునీత జర్నీ.. భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. అంకితభావం, కృషితో.. ఏదైనా సాధ్యమేనని నిరూపిస్తుంది.సునీత.. తన అంతరిక్ష ప్రయాణంలో.. వినాయకుడి విగ్రహాన్ని కూడా తీసుకెళ్లారు. గణపతి తన జీవితంలో మార్గదర్శిగా ఎలా ఉన్నాడో.. ఆమె వివరించారు. గణేశుడిని అంతరిక్షంలోకి తీసుకెళ్లడం ద్వారా.. సునీతా విలియమ్స్ తన భారతీయ మూలాలతో ఉన్న సంబంధాన్ని.. ఈ ప్రపంచానికి చాటి చెప్పింది. తన సంస్కృతి, ఆధ్యాత్మికతలో కొంత భాగాన్ని.. అంతరిక్షం దాకా మోసుకెళ్లింది. ఆమె ఎంత దూరం ప్రయాణించినా.. సాంస్కృతిక, ఆధ్యాత్మిక గుర్తింపు.. ఆమె ప్రయాణంలో ప్రధాన భాగంగా ఉందని తెలియజేసింది. ఈ చర్యలన్నింటితో.. భారతీయ వారసత్వంతో తనకున్న సంబంధాన్ని.. అంతరిక్షం నుంచి అందరికీ చాటి చెప్పింది సునీతా విలియమ్స్.

# ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరకు...

వాట్సప్ గవర్నెనెన్సు తెచ్చామన్నారు. విజిబుల్ గవర్నెన్సు ఇన్విజిబుల్ గవర్నమెంట్ అనే అంశాన్ని బలంగా నమ్ముతున్నట్లు తెలిపారు. ఈ పౌరసేవల కోసం మళ్లీ ప్రత్యేకంగా మరో యాప్ కాకుండా అందరూ వినియోగించే వాట్సప్‌నే దీని కోసం వాడుకోవాలని భావించామన్నారు.

**ఈనెలాఖరుకు 300 సేవలు**

ప్రస్తుతం 200 పౌర సేవలు వాట్సప్ ద్వారా అందించగలుగుతున్నామని అన్నారు. మన మిత్ర పేరిట ఈ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందిస్తున్నామన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో వాయిస్ ద్వారా కూడా సేవలు అందించాలని భావిస్తున్నామని చెప్పారు. రెవెన్యూ సర్టిఫికెట్లు, ఆస్తి పన్నులను చెల్లించేలా వాట్సప్ గవర్నెన్సు సేవలు ఉంటాయన్నారు. ఈ నెలాఖరుకు 300 పౌరసేవలను అందించేలా లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రతీ ఆరు నెలలకు ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ఎందుకు తిరగాలనే ఈ వాట్సప్ గవర్నెన్సు సేవలు అని స్పష్టం చేశారు. దీనికోసం కొన్ని చట్టాలను కూడా సవరించాలని భావిస్తున్నామన్నారు. క్యూఆర్ కోడ్ సాయంతో ఈ ధృవీకరణ పత్రాలను జారీ చేయబోతున్నామని వెల్లడించారు.

**త్వరలోనే టీటీడీ సేవలు..**

ఏఐ ఛాట్ బోట్ ద్వారానూ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా భాషపై చర్చ జరుగుతోందని.. ఏపీలో చాలా భాషలు మాట్లాడే వ్యక్తులు ఉన్నారన్నారు. వారందరికీ వాట్సప్ గవర్నెన్సు సేవలు ఆయా భాషల్లోనే అందుతాయని తెలిపారు. ప్రస్తుతం 73 దేవాదాయశాఖకు చెందిన సేవలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు. త్వరలోనే టీటీడీ సేవలు కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కొత్త కరెంటు కనెక్షన్ కావాలన్నా ఇప్పుడు వాట్సప్ ద్వారా అందుకోవచ్చన్నారు. 19 రెవెన్యూ సేవలు కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు.

**ఫోన్‌కే హాల్‌టికెట్స్..**

ప్రజలు తమ ఇబ్బందులకు సంబంధించిన ఫిర్యాదులు కూడా దీని ద్వారా నమోదు చేయొచ్చన్నారు. 51 లక్షల లావాదేవీలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఇప్పటి వరకూ జరిగాయని.. విద్యాశాఖ నుంచి హాల్ టికెట్ల జారీ కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల హాల్ టికెట్లు నేరుగా వాళ్ల ఫోన్‌కే వచ్చేస్తున్నాయని.. ఇదో సక్సెస్ స్టోరీ అని చెప్పుకొచ్చారు. విద్యార్థుల పరీక్షా ఫలితాలు కూడా వాట్సప్ ద్వారా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రభుత్వం నుంచి పౌరులకు అందించిన లావాదేవీలు కోటీ యాభై లక్షల మేర జరిగితే అందులో వాట్సప్ గవర్నెన్సు సేవలే 51 లక్షల వరకూ ఉన్నాయన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం అంతా డేటా లేక్ ద్వారా సమన్వయపరిచి సేవలు అందిస్తున్నామని తెలిపారు.

**పూర్తి భద్రంగా డేటా..**

కేవలం పది సెకన్లలోనే పౌరులకు సేవలు అందించాలన్నది తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. అలాగే పౌరులకు సంబంధించిన సమాచారం కూడా పూర్తి భద్రంగా ఉంటుందన్నారు. సైబర్ సెక్యూరిటీ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడేది లేదని తేల్చిచెప్పారు. వ్యక్తిగత డేటాను ఎక్కడా ఎవరితోనూ పంచుకోవటం లేదన్నారు. పూర్తిగా ఎన్‌క్రిప్టెడ్ డేటా మాత్రమే నేరుగా వినియోగదారుకు వెళ్తుందన్నారు. ఆధార్ ఎనేబుల్డ్ ఓటీపీ మాత్రమే జారీ అవుతుందన్నారు. ఐటీ చట్టం ప్రకారం వాట్సప్ గవర్నెన్సు ద్వారా జారీ అయ్యే పత్రాలకు పూర్తి చట్టబద్ధత ఉందన్నారు. సాంకేతికత విషయంలో పొరుగు రాష్ట్రాలు కూడా పోటీ పడుతున్నాయని తెలిపారు. వాట్సప్ గవర్నెన్సు సేవలను ఏపీ ప్రారంభించగానే అటు మహారాష్ట్ర కూడా నెల తర్వాత దీన్ని మొదలు పెట్టిందన్నారు. గ్రామవార్డు సచివాలయాలు తీసుకువచ్చాక గత ప్రభుత్వం మీసేవా కేంద్రాల నుంచి కొన్ని సేవలను తొలగించిందన్నారు. ఇప్పుడు వాట్సప్ గవర్నెన్సు వచ్చినంత మాత్రాన మీసేవా కేంద్రాల నుంచి సేవలను తొలగించబోమని స్పష్టం చేశారు. ప్రజలు కావాలనుకుంటే వాట్సప్ గవర్నెన్సు ద్వారా లేదంటే మీసేవా ద్వారా ప్రభుత్వ సేవలు పొందొచ్చన్నారు.

**సీఎం లక్ష్యమిదే..**

క్యూఆర్ కోడ్ ద్వారా ఒక్కసారి ధృవీకరణ పత్రం జారీ అయితే అది శాశ్వతంగా ఇచ్చినట్టే అని వెల్లడించారు. ప్రతీ ఆరు నెలలకూ ఓ సారి ధృవీకరణ పత్రం పొందాలంటే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ధాన్యం సేకరణను కూడా దీంతో అనుసంధానం చేయాలని నిర్ణయించామని చెప్పారు. ప్రభుత్వం అంటే కార్యాలయం కాదని.. అందించే సేవలు గుర్తుకు రావాలన్నారు. ఏది అమలు చేసినా ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉండాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. ఆయన లక్ష్యానికి అనుగుణంగా పనిచేసి వాట్సప్ గవర్నెన్సు మన మిత్ర సేవలను ప్రజలకు చేరువ చేస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# కుంభమేళాలో భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు...

వ్యాపార, విదేశీ ప్రముఖులు ఈ కుంభమేళాకు హాజరైనట్లు చెప్పారు. కుంభమేళా నీళ్లను తాను మారిషన్‌కి కూడా తీసుకెళ్లినట్లు ప్రధాని చెప్పారు. ప్రయాగ్‌రాజ్‌లోని గంగ, యమున, సర్వతి నదు లు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో 66 కోట్ల మంది పుణ్యస్నానాలు చేసినట్లు వెల్లడించారు.

**ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన మ్యాస్ట్రో ఇళయరాజా**

ఇటీవలే లండన్ లో చారిత్రాత్మక రీతిలో సింఫనీ నిర్వహించిన మ్యాస్ట్రో ఇళయరాజా నేడు ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. గౌరవనీయ ప్రధానమంత్రితో సమావేశం ఆహ్లాదకరంగా సాగిందని ఇళయరాజా వెల్లడించారు. తాము అనేక అంశాలపై చర్చించామని, ఇటీవల తాను 'వాలియెంట్' పేరిట నిర్వహించిన సింఫనీ గురించి కూడా మాట్లాడుకున్నామని వివరించారు. అటు, ఇళయరాజాతో సమావేశంపై ప్రధాని మోదీ కూడా సోషల్ మీడియాలో స్పందించారు. రాజ్యసభ సభ్యుడు, ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజాను కలవడం సంతోషం కలిగించిందని పేర్కొన్నారు. ఇళయరాజా ఒక సంగీత ఆణిముత్యం అని, మన సంగీతం, సంస్కృతిపై ఆయన సంగీత మేధస్సు అపారమైన ప్రభావం చూపిందని మోదీ వివరించారు. ఇళయరాజా సంగీత ప్రపంచానికి సంబంధించి ప్రతి అంశంలోనూ ఒక మార్గదర్శకుడు అని కీర్తించారు. లండన్ లో తన మొట్టమొదటి పాశ్చాత్య శాస్త్రీయ సంగీత స్వర సమ్మేళనం (సింఫనీ) వాలియెంట్ ను ప్రదర్శించడం ద్వారా మరోసారి చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఇళయరాజా సింఫనీకి ప్రపంచ ప్రఖ్యాత రాయల్ ఫిల్ హార్మోనిక్ ఆర్కెస్ట్రా వాద్య సహకారం అందించడం అపూర్వమైన విషయం అని ప్రధాని మోదీ అభివర్ణించారు. ఆయన అసమాన సంగీత ప్రస్థానంలో ఇదొక చిరస్మరణీయ ఘనత... ప్రపంచస్థాయిలో తన సంగీత ప్రతిభను పునర్నిర్వచించేలా ఆయన ప్రస్థానం ఇకపైనా కొనసాగుతుంది అని వివరించారు.

# పవన్ కల్యాణ్‌కు బొత్స...







పవన్ కల్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, మంత్రులు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యేలు, ఆ తర్వాత ఎమ్మెల్సీల ఫొటో సెషన్ జరిగింది. మరోవైపు ఈసందర్భంగా మరో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఫొటో సెషన్ ముగించుకుని వెళుతున్న సమయంలో పవన్ కల్యాణ్ ను వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ పలకరించారు. 'ఎలా ఉన్నారు ? బాగున్నారా ?' అని బొత్స పలకరించారు. ఇద్దరూ కరచాలనం చేసుకున్నారు.

**అసెంబ్లీ అవరణలో అరకు కాఫీ స్టాల్..**

అసెంబ్లీ ఆవరణలో అరకు కాఫీ స్టాల్ ను ప్రారంభించారు శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి గుమ్మడి సుధారాణి, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లకు అరకు కాఫీ ఫ్యాక్ లను గిఫ్ట్ గా ఇచ్చారు.

# ఒక్క ఆర్డర్‌తో 41దేశాలకు షాక్ ఇచ్చిన ట్రంప్

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తిరిగి అధికారం చేపట్టిన తర్వాత దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ట్రంప్ ప్రభుత్వం త్వరలో 41 దేశాలపై కఠినమైన ఆంక్షలు విధించాలని పరిశీలిస్తోంది. పదుల కొద్ది దేశాల పౌరుల పై ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశం ఉన్నట్లు ఇంటర్నల్ మెమో డజన్ల కొద్దీ దేశాల పౌరులపై ప్రయాణ నిషేధం విధించే అవకాశం ఉన్నట్లు తన నివేదికలో తెలిపింది.ఇందుకు సంబంధించి ఇంటర్నల్ మెమో ఒకటి బయటికొచ్చింది. ఈ మెమోరాండంలో 41 దేశాల లిస్ట్ ఉంటుంది.ఈ దేశాలన్నింటినీ మూడు వేర్వేరు గ్రూపులుగా విభజించారు. ఈ జాబితాలో పాకిస్తాన్ పేరు కూడా ఉంది. ఇందువల్ల పాక్ పౌరులు ఇక మీదట అమెరికాలో అడుగు పెట్టలేరు. ఫస్ట్ గ్రూపులో 10 దేశాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, సిరియా, క్యూబా, ఉత్తర కొరియా. ఈ దేశాల పౌరులకు వీసాలు పూర్తిగా బ్యాన్ చేయనున్నారు.రెండో గ్రూపులో ఐదు దేశాలు ఉన్నాయి: ఎరిట్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్. ఈ దేశాలు పాక్షిక నిషేధాన్ని ఎదుర్కోనున్నాయి. ఇది టూరిజం, స్టూడెంట్ వీసాలతో పాటు ఇతర వలస వీసాలను కూడా ప్రభావితం చేస్తుంది. అయితే కొన్ని సందర్భాల్లో మినహాయింపులు ఉండవచ్చు.మూడో గ్రూపులో బెలారస్, పాకిస్తాన్, తుర్క్మెనిస్తాన్ వంటి దేశాలు సహా 26 దేశాలు ఉన్నాయి. ఈ దేశాల పౌరులకు వీసాలు జారీ చేయడంపై పాక్షిక నిషేధం ఉండనుంది. అయితే, ఈ దేశాలకు 60 రోజుల్లోపు భద్రతా లోపాలను తొలగించే అవకాశం ఇవ్వనున్నాయి.ఈ జాబితాలో మార్పులు సాధ్యమేనని ఓ అమెరికన్ అధికారి తెలిపారు. అంటే ఇంకా కొన్ని కొత్త దేశాలను యాడ్ చేయవచ్చు.. లేకపోతే కొన్ని దేశాలను తొలగించవచ్చు. ప్రభుత్వం ఆమోదం పొందిన తర్వాతే తుది జాబితా రిలీజ్ అవుతుంది.ట్రంప్ పరిపాలన వీసా ఆంక్షలు విధిస్తే అదేమీ కొత్త విధానం కాదు. తన మొదటి టర్మ్ లో డొనాల్డ్ ట్రంప్ ఏడు ముస్లిం మెజారిటీ దేశాల పౌరులపై ట్రావెల్ బ్యాన్ విధించారు. దీనిని 2018లో సుప్రీంకోర్టు సమర్థించింది. అధ్యక్షుడైన వెంటనే డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. ఇది అమెరికాలోకి ఎంట్రీ ఇవ్వాలని అనుకునే విదేశీ పౌరుల భద్రతా తనిఖీలను మరింత కఠినతరం చేయాలని పిలుపునిచ్చింది.ఈ ఉత్తర్వు ప్రకారం మార్చి 21 నాటికి అనేక మంది క్యాబినెట్ సభ్యులను దేశాల జాబితాను సిద్ధం చేయాలని కోరారు. ఆ దేశాల పౌరులట్రావెల్ ను పాక్షికంగా లేదా పూర్తిగా నిషేధించాలని చూస్తున్నారు. స్క్రీనింగ్ ప్రక్రియలో తీవ్రమైన లోపాలు కనుగొన్న దేశాలను చేర్చడానికి ఇది ఉద్దేశించింది. ఇది కాకుండా అక్టోబర్ 2023లో ఇచ్చిన ప్రసంగంలో అమెరికా భద్రత దృష్ట్యా గాజా స్ట్రిప్, లిబియా, సోమాలియా, సిరియా, యెమెన్, ఇతర సున్నితమైన ప్రాంతాల నుండి వచ్చే ప్రజలను నిషేధిస్తానని ట్రంప్ హామీ ఇచ్చారు.

# ముగిసిన పోసాని...

ఇచ్చింది. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లపై గతంలో అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు మార్ఫింగ్ చిత్రాలను విలేకరుల సమావేశంలో పోసాని ప్రదర్శించారు. దీనిపై సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఆయనను పీటీ వారెంట్‌పై కర్నూలు నుంచి గుంటూరు తీసుకువచ్చారు. గత బుధవారం స్థానిక కోర్టులో పోసానిని హాజరుపరచగా రిమాండ్ విధించడంతో జిల్లా జైలుకు తరలించారు. అయితే పోసానిని కస్టడీకి ఇవ్వాలని ఇటీవల సీఐడీ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అందుకు మంగళవారం న్యాయస్థానం అనుమతి ఇచ్చిన విషయం విధితమే. గత వైసీపీ ప్రభుత్వం.. పోసాని కృష్ణ మురళిని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిల్మ్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమించింది. అయితే పోసాని కృష్ణమురళి వివిధ సమయాల్లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు నారా లోకేష్‌తోపాటు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌పై తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్‌లలో పోసానిపై పలువురు వ్యక్తులు పోలీసులకు ఫిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలో ఆయనపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆ క్రమంలో ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలిలోని తన నివాసంలో ఏపీ పోలీసులు పోసానిని అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

# మరోసారి విజయసాయికి...



ప్రశ్నించారు. వాటాలు ఏ విధంగా తీసుకున్నారు, బలవంతంగా లాక్కున్నారా, బలవంతంగా తీసుకుంటే ఇందులో ఎవరెవరి పాత్ర ఎంత ఉందనే విషయాలపై అధికారులు విచారణ జరిపారు. కేవీ రావు ఫిర్యాదు మేరకు విజయసాయిరెడ్డితో పాటు మ్నొత్తం ఐదుగురిపై సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు ఈ కేసులో ఏ–1 విక్రాంత్ రెడ్డి,ఏ–2 విజయసాయిరెడ్డి, ఏ–3 శరత్ చంద్రారెడ్డి, ఏ–4 శ్రీధర్, ఏ–5గా అరబిందో రియాల్టీ ఇన్‌ఫ్రా ఉన్నారు. గతంలో ఇచ్చిన నోటీసుల్లో 506, 384, 420, 109, 467, 120(B) రెడ్ విత్ 34 ఐపీసీ సెక్షన్లను సీఐడీ అధికారులు ప్రస్తావించారు.

# యాదగిరిగుట్ట ఆలయానికి...

(వైటీడీ) ఉంటుందని వెల్లడించారు. ఈ బోర్డు పదవీ కాలాన్ని రెండు సంవత్సరాలుగా నిర్ణయించామని, బోర్డు ఛైర్మన్, సభ్యులకు ఎలాంటి జీతభత్యాలు ఉండవని స్పష్టం చేశారు. వైటీడీకి బడ్జెట్ ఆమోదం ప్రభుత్వం ద్వారా జరుగుతుందని మంత్రి తెలిపారు. ఐఏఎస్ అధికారి ఈవోగా ఉంటారని వెల్లడించారు. వైటీడీ బోర్డు విద్యా సంస్థలను స్థాపించవచ్చు, నిర్వహించవచ్చని తెలిపారు. యాదగిరిగుట్టలో ఆధ్యాత్మిక, వేద పాఠశాలలను స్థాపించుకోవచ్చని తెలిపారు. గతంలో యాదగిరిగుట్ట భక్తులకు సరైన వసతులు లేవని ఆమె అన్నారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం వసతులను ఏర్పాటు చేసిందని తెలిపారు. యాదగిరిగుట్టను మరింత మెరుగుపరిచేందుకే పాలక మండలిని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఏటా రూ. 100 కోట్ల ఆదాయం వచ్చే ఆలయాలు దేవాదాయ శాఖ పరిధిలోకి వస్తాయని ఆమె స్పష్టం చేశారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు...




ఉన్న గ్రూప్–2లోని కులాలకు 9 శాతం రిజర్వేషన్, మాలలు ఉన్న గ్రూప్–3లోని కులాలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును రూపొందించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని అన్నారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందని తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలను అప్పగించి గౌరవించిందని పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను ముఖ్యమంత్రిగా చేసిందని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగిందని తెలిపారు. దశాబ్దాల పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, ఇన్నాళ్లకు తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ సమస్య పరిష్కారం కావడం ఆనందంగా ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించామని ఆయన గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించామని తెలిపారు. కమిషన్ నివేదికను మార్చకుండా ఆమోదించామని వెల్లడించారు.

## కుప్పం పట్టణమున్సిపల్ సిబ్బందికి ..... మాస్కులు అందించిన ప్రముఖ కంపెనీ




కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 18: కుప్పం పట్టణపరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్యాలయంలోని సిబ్బందికి ఓ కంపెనీ మాస్కులను అందించింది. ప్రతినిత్యం ప్రజాఆరోగ్యంతో పాటు కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం సిబ్బంది. కష్టపడి పనిచేస్తున్నారని అలాంటి వారికి మార్కులు అందజేయడం, తమ బాధ్యతగా భావిస్తున్నట్లు ఆ కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జిమ్ దాము, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్ ను ..... కలసిన టిడిపి నాయకులు



వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 18: విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్సీ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు జీ.డి నెల్లూరు నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ మరియు పూతలపట్టు నియోజక వర్గం ఎమ్మెల్యే మురళి మోహన్ తో టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి ఎన్ ముని చంద్రా రెడ్డి మరియు మాజీ వెదురుకుప్పం మండల పార్టీ అధ్యక్షులు మోహన్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా మునిరాజులు



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 18: పలమనేరు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా మునిరాజులు నియమితు లయ్యారు. మంగళవారం పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, నియా మక పత్రం అందించారు. న్యాయవాది మూడు సంవత్సరాలు ఇప్పటినుండి స్టాండింగ్ కౌన్సిల్ గా విధులు నిర్వహిస్తా రు. మున్సిపల్ శాఖ కు సంబంధించిన కేసులన్నీ పర్యవేక్షిస్తారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నాకు ఈ పదవి రావడానికి సహకరించిన పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి గారికి అలాగే పలమనేరు మున్సిపల్ చైర్పర్సన్ కి మున్సి పల్ కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలి పారు. నాపై నమ్మకం ఉంచి ఈ పదవి రావడానికి కృషి చేసిన సహకరించిన వారందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవికి తన వంతు సహాయం అందించి మంచి సేవలు అందిస్తానని తెలిపారు. పలమనేరు న్యాయవాదులు ఆయనకు ఈ పదవి రావడంతో ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## బాలు వికాస్ కు ఘన సన్మానం



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 18: అన్నమయ్య జిల్లా పీలేరు చెందిన బాల వికాస్ స్టాప్ సెలక్షన్ కమిటీలో సెంట్రల్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ జీఎస్టీ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం సాధించిన ఇతనికి పీలేరు పట్టణంలోచదివిన పాఠశాల యాజమాన్యం ఘన సన్మానం నిర్వహించారు. ఎంఈఓ లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో పట్టుదలతో కష్టపడి చదివి ఉద్యోగం సాధించి జీవితంలో స్థిరపడాలని ఇదే కోవకు బాల వికాస్ చెందుతాడని ఆయన అన్నారు. తమ పాఠశాలలో చదివి మంచి ఉద్యోగం సాధించి తమ పేరు నిలబెట్టినందుకు తమకు తమ పాఠశాలకు గర్వకారణమని విఎస్ఎన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ వడ్లపూడి మాధవి తెలిపారు.

## సబ్ పోస్టుమాస్టర్ అరెస్టు



పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 18: చౌడేపల్లి పట్టణంలో పోస్ట్ ఆఫీస్ వద్ద, ప్రస్తుతం సస్పెన్షన్ లో ఉన్న సబ్ పోస్ట్ మాస్టర్ బి. భాస్కర్ నాయక్ ని అరెస్టు చేయడమైనది, రిమాండ్ నిమిత్తం పుంగ నూరు కోర్టులో ప్రవేశపెట్టడం జరిగింది,బి భాస్కర్ నాయక్ 2019 సంవత్సరంలో చౌడేపల్లి పోస్ట్ ఆఫీస్ లో సబ్ మాస్టర్ గా విధులు నిర్వహించారు, ఆ సమయంలో ఖాతాదారులకు సంబంధించిన డబ్బులు సుమారు ఒక లక్ష రూపాయలు దుర్వి నియోగం చేశారు, ఆ విషయంగా 2024 వ సంవత్సరంలో పోస్టల్ డిపార్ట్మెంట్ వారు క్రిమినల్ కేసు కోసం పిర్యాదు ఇచ్చినందున ఎఫ్ఐఆర్ నమోదు చేయడమైనది, కేసు విచారించి బి.భాస్కర్ నాయక్ వారిని అరెస్టు చేయడమైనది.

## పంచాయతీ కార్యాలయానికి ఏ సి.బీరువావితరణ చేసిన పురం రామ్మూర్తి పోలిశెట్టి సురేంద్ర

పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 18: అన్నమయ్య జిల్లా పీలేరు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర బి సి కార్యదర్శి పురం రామ్మూర్తి పంచాయతీ కార్యాలయానికి ఏ సి వితరణ చేశారు.అదే విధంగా తెలుగు దేశం పార్టీ నాయకులు పోలిశెట్టి సురేంద్ర బీరువా వితరణ చేశారు. ఈ సందర్భంగా దాతలు పురం రామ్మూర్తి,పోలిశెట్టి సురేంద్ర మాట్లాడుతూ కార్యాలయానికి నిత్యం వందలాదిమంది ప్రజలు వస్తూపోతూ ఉంటారని,వారికి సౌకర్యార్థం కార్యాల యంలో వేసవి దృష్ట్యా ప్రజలకు కాస్త ఉపశ మనం కలుగుతుందని ఉద్దేశంతో ఈ విత రణ కార్యక్రమం చేపట్టామని ఇరువురు అన్నారు. పంచాయతీ ఈవో వై. గురు మోహన్ మాట్లాడుతూ నాయకులు, దాతలు కార్యాలయానికి ఏమి చేసినా అది ప్రజాసేవ కిందికే వస్తుందని ఆయన అన్నారు. పురం రామ్మూర్తి, పోలిశెట్టి సురేంద్ర చేసిన వితరణ పరికరాలు భవిష్య త్తు తరాలకు కూడా మంచి జరుగుతుం దని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎన్ అమర్నాథ్



రెడ్డి, పీలేరు మండల తెలుగు యూత్ అధ్యక్షులు నల్లారి రియాజ్, ఏబీ ఎన్ రాజు,మనోహర. మాజీ ఉప సర్పంచ్ మహమ్మద్ పీర్, పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

### సేవా కార్యక్రమాల్లో మేటి పి.పి.ఎస్.

పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి18: పలమనేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏపీఎన్జీజీవో సంఘం సహకారంతో తిరుపతి అమెరికన్ లేజర్ కంటి ఆసుపత్రి వారి ద్వారా స్థానిక ఎన్జీఓ హోం నందు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగుల తో పాటు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. శిబిరంలో 210 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 60 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేయగా, ఎంపిక చేసిన వారందరినీ ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి తిరుపతి ఆసుపత్రి కి పంపి, వారికి భోజన వసతులు ఏర్పాటు చేయడంతో పాటు చికిత్స పూర్తయిన పిదప తిరిగి పలమనేరు నందు బస్సు లో పూర్తి ఉచితంగా చేర్చడం జరుగుతుందని పిపిఎస్ అధ్యక్షులు సుబ్రమణ్యం పిళ్ళై, గౌరవాధ్యక్షులు ఆనందబాబు, కార్యదర్శి నరసింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్ వైద్యులతో పాటు పి.పి.ఎస్ సభ్యులు శ్రీపురం సీతారామయ్య, విజయకుమార్ రెడ్డి, రాఘవయ్య, దొరస్వామి, దేవరాజులు, పొన్ముడి, నాగప్ప, జగన్నాథం, సన్నిరాజు, సాంబయ్య, రామచంద్ర, సామరాజు, రెడ్డెప్ప నాయుడు, దవణముని, విజయకుమార్, సయ్యద్ నిసార్, నారాయణ, పెన్షనర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గురురాజారావు, రత్నారెడ్డి, గౌస్ భాషా, గోవిందయ్య తదితరులు పాల్గొని శిబిరం ఏర్పాట్లు చేయడంలో కీలక పాత్ర పోషించారు.




## చేనేతకు 200 యూనిట్లు,మరమగ్గాలకు ..... 500 యూనిట్లు ఉచిత విధ్యుత్ విధానంపై హర్షం.

వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మర్చి 18: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగాఉన్న చేనేతల కు,మరమగ్గాలకు ప్రభుత్వ నిర్ణయం హర్ష దాయకం అని జాతీయ దేవాంగ చేనేత నాయకుడు గుత్తి త్యాగరాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం కన్వినర్ గా ప్రత్యేక భాధ్యతలు నిర్వహిస్తున్న గుత్తి త్యాగరాజు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కృతజ్ఞతలు తెలు పుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి,చేనేత జవుళీ శాఖ మంత్రి సవిత కు,మెయిల్ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర మంత్రి మండలికి, ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేనేత అభి వృద్ధిపై ఉన్న చిత్తశుద్దికి విధ్యుత్ విదానం ఒక నిదర్శనం అన్నారు.చేనేత సమాజానికి ఇచ్చిన హామీలను నెరవేర్చుతుంది




అన్న నమ్మకం రుజువయిందని గుత్తి త్యాగరాజు పేర్కొన్నారు.

## పి ఫోర్ లో భాగస్వాములు అవుదాం రండి తెలుగుదేశం పార్టీ

శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 18: శ్రీకాళహస్తి పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా చేసుకొని ఎన్డీయే ప్రభుత్వం రూపొందించిన పి ఫోర్ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పిలుపునిచ్చారు.పి ఫోర్ వ్యవస్థ ద్వారా సాధించాల్సిన లక్ష్యాలను పేర్కొం టూ ప్రజలందరినీ పై కార్యక్రమంలో భాగ స్వాములను చేసి,సంఘాలకు సాధికారత కల్పించడం, మెరుగైన భవిష్యత్తు నిర్మిద్దాం రండి అని పేర్కొంటూ మంగళవారం రోజు స్థానిక పూసల వీధి కూడలి లో పి ఫోర్ బ్యానర్ ను ఆవిష్కరిం చారు.ప్రభుత్వ ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యం పి ఫోర్ అనే వినూత్న కార్యక్రమం ద్వారా ప్రవాస ఆంధ్రు ల సంపన్న కుటుంబాలు,రాష్ట్రంలోని వెను కబడిన 20% కుటుంబాలకు మార్గదర్శ కత్వం, ఆర్థిక సహాయం, మరియు ఉద్యోగ అవకాశాలు కల్పించి, పేదరికాన్ని నిర్మూ లించాలన్న లక్ష్యాన్ని ఛేదించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ లోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముంద డుగు వేసిందని తెలిపారు.దాతృత్వానికి పరిమితం కాకుండా,దీర్ఘకాలిక సాధికారత, భాగస్వామ్య సంపన్నతను లక్ష్యంగా పెట్టు కొని,




ప్రభుత్వం సమన్వయకర్తగా వ్యవ హరిస్తూ, స్వయం నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా పి ఫోర్ వ్యవస్థను రూపొందించారని తెలిపారు. ప్రజల నిజ మైన అవసరాలను తీర్చేందుకు అవసర మైన భాగస్వామ్యాలను బలోపేతం చేయ డానికి పి ఫోర్ వ్యవస్థ మార్గనిర్దేశనం అంది స్తుందని పేర్కొన్నారు.స్పష్టమైన అభివృద్ధి ఫలితాలను అందించడానికి,స్వర్ణ ఆంధ్ర 2047 లక్ష్యాన్ని సాధించేందుకు అందరం కలిసి పి ఫోర్ లో భాగస్వాములై సమిష్టి కృషి ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రా భివృద్ధిని సాధిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమ ళ్ళూరు బుజ్జి, గిరిజన విభాగం తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు యం.సుబ్బయ్య, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరు పతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీ నర్ కోట చంద్రశేఖర్,బిసి విభాగం తిరు పతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్,మణి,చింతగింజల సునీల్, రామ చంద్రయ్య, కృష్ణమూర్తి,రమేష్,పూల శేఖర్, మైనారిటీ విభాగం నాయకుడు సులేమాన్, రఫీ,చాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఆదాయ వనరులకు.... బహిరంగ వేలం.

వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి18: వీకోట మండలం వీకోట మేజర్ గ్రామ పంచాయతీ అయిన వీకోటలోని పంచాయతీ కార్యాలయానికి సంబంధించినటువంటి వివిధ ఆదాయ వనరు అయినా వారపు సంత దినసరి కూరగాయల సంత, పశువుల సంత, మేకలు గొర్రెల సంత, ప్రైవేట్ బస్టాండు, ఇతర వాహనాలు రాక, పాత ఇనుప సామాన్లు,పాత పేపర్లు వగైరాలు సంబంధించినటు వంటి వస్తువులను రేపు వీకోట పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి పిఎన్ లక్ష్మి అధ్యక్షతన పంచాయతీరాజ్ శాఖ అధికారిని, పంచాయతీ ఈవో ఆధ్వర్యంలో బహిరంగంగా వేలం పాటలను నిర్వహిస్తామని పత్రికా ముఖంగా ప్రజలకు తెలియజేసినారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు ధరావత్తు కింద అధికారులు నిర్ణ యించిన ధరలో 25% ముందుగానే డిడి రూపము లేదా రొక్కము రూపం లో పంచాయతీ కార్యాలయంలో చెల్లించి రసీదు పొందవలెనని, వేలంపాట సందర్భంలో ఏవైనా అవకతవకలు జరిగినచో వేలాన్ని నిలిపివేయుటకు పంచాయతీ ఈవో కి సర్వాధికారం ఉంటుందని అధికా రులు తెలియజేసినారు. వేలం పాట పాడి గుత్తాధిపత్యం దక్కించుకున్న గుత్తేదారుడు సకాలంలో పంచా యతీకి రుసుము వారం లోపల పంచాయతీకి చెల్లించని యెడల ఆ గుత్తేదారు గుత్తను పూర్తిగా రద్దు పరచి అతను చెల్లించిన ముందస్తు ధరావత్ మొత్తాన్ని పంచాయతీ అధికారులు స్వాధీన పరుచుకుని రద్దయిన గుత్తను మరల బహిరంగ వేలం నిర్వహించుటకు పంచాయతీ అధికారులకు పూర్తి అధికారం ఉంటుందని తెలియజేసినారు.

## పేద విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యం డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 18: శ్రీకాళహస్తి పేద విద్యార్థుల ఆరోగ్యమే తన లక్ష్యమని ప్రముఖ సంఘ సేవకులు, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు చెప్పారు. ఈ మేరకు ఆయన మంగళవారం శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని అల్లిమడుగు ప్రాథమిక పాఠశాలలో 68మంది, ప్రాజెక్టువీధి పాఠశాలలో 39మంది, చెంచులక్ష్మికాలనీలో 72మంది మొత్తం 179మంది గిరిజన విద్యార్థులకు



ఓఆర్ఎస్ ప్యాకెట్లు, గుడ్ డే బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభం కావడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం ఒంటిపూట బడి కావడంతో మధ్యాహ్నం వేళ పిల్లలు ఇంటికి వెళ్లే సమయంలో వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. అందుకే వైద్యుల సలహా మేరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదివే విద్యార్థులకు శీతల పానీయాలు, బిస్కెట్లు పంపిణీ చేస్తున్నానని కోటేశ్వరబాబు చెప్పారు. సోమవారం రోజున 217మంది విద్యార్థులకు వీటిని అందించినట్లు కూడా కోటేశ్వరబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ వేసవిలో మొత్తం 2వేల మంది పేద విద్యార్థులకు ఓఆర్ఎస్, గుడ్ డే బిస్కెట్లు పంపిణీ చేయాలని లక్ష్యంగా ఎంచుకున్నట్లు ఆయన చెప్పారు. నాణ్యమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు తాగడం వలన చిన్నారులు వేడి నుంచి ఉపశమనం పొందుతారని కోటేశ్వరబాబు అభిప్రాయపడ్డారు. పేద విద్యార్థుల కోసం మరిన్ని సేవలు చేయాలన్నదే తన ఆశయమని కూడా ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజాపూర్ జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన 19 మంది మావోయిస్టులు

బీజాపూర్ :

బీజాపూర్ జిల్లా పోలీసుల ఎదుట 19 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఎస్పీ జితేంద్ర కుమార్ సమక్షంలో లొంగిపోయిన 19 మందిపై 29 లక్షల రివార్డులున్నాయి. లొంగిపోయిన వారంతా ఏవోబీ, పామేడ్ ఏరియా కమిటీకి చెందిన మావోయిస్టులు. గత కొంతకాలంగా మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న వీరు పలు విధ్వంసకర సంఘటనల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్నట్లు పోలీసులు వెల్లడించారు. తక్షణ ఆర్థిక సహాయం కింద లొంగిపోయిన 19 మందికి ఒక్కొక్కరికి పాతిక వేల రూపాయల చొప్పున అందజేసారు.

## ప్రభుత్వం ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యము తో కూడిన కార్యక్రమం

శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 18: శ్రీకాళహస్తి పట్టణ మున్సిపల్ కార్యాలయం నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెం కట సుధీర్ రెడ్డి సూచనల మేరకు ఐదు సచివాలయాలకు సంబంధించి సచివాల య సిబ్బంది,సచివాలయ పరిధిలోని ప్రజలు కు ఏర్పాటుచేసిన పి ఫోర్ అనగా ప్రభుత్వం ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యము తో కూడిన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధు లుగా మున్సిపల్ కమిషనర్ గిరి కుమార్, పట్టణ అధ్యక్షుడు జి విజయ్ కుమార్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా విజయ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎంతో దూర దృష్టితో విజన్ 20 20 కార్య క్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా కొంతమంది ఆర్థికంగా అభివృద్ధి చెందారని ప్రస్తుతం 20 47 లోపు ఆంధ్ర రాష్ట్రంలో పేదవారు అంటూ ఉండకూడ దని ఉద్దేశం తో ప్రతి నియోజకవర్గంలో సర్వే చేపిస్తు న్నాడని తద్వారా ఈ ఏడాది దాదాపు ప్రతి మనిషి సగటున 3 లక్షల రూపాయలతో ఉన్నారని రాబోయే సంవ త్సరంలో మూడు లక్షల 50 వేల రూపా యలతో ఆర్థికంగా ఎదగాలని అలాగే 20 47 లోపు 55 లక్షల రూపాయలు తో ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదగాలని అలాగే విద్య వైద్యం సంతోషం గా ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జీవనం మార్చే విధంగా ప్రణాళికలు చేస్తు న్నారని అలాగే ముఖ్యమంత్రి శాసనసభ లో ప్రతి శాసనసభ్యునికి మీ మీ నియోజక వర్గాలలో పేదవారిని గుర్తించి వారిని ఆర్థి కంగా బలోపేతం చేయాలని దిశా నిర్దేశం చేయడం జరిగినది. అలాగే ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని మార్చి 30వ తారీకు అనగా తెలుగు ఉగాది సందర్భంగా ప్రవేశ పెడుతున్నాడని అలాగే ప్రతి శాసనసభ్యు న్ని వాళ్ళ నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం మొదలు పెట్టాలని ఆదేశించటం జరిగిన దని తెలియజేశారు. కావున పట్టణంలోని ప్రతి వార్డులోని ప్రజలు దీనిపై అవగాహన పెంచుకొని ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదగాల ని ఇది ముఖ్యమంత్రి , శ్రీకాళహస్తి సభ్యుల బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆకాంక్షని ప్రతి ఒక్కరు దీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ పరిధిలోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు,వార్డు సభ్యులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సామర్లకోట దగ్గర ఆర్వోబీ

రాజమండ్రి : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా స్టేట్ హైవేలు, నేషనల్ హైవేలు, బ్రిడ్జిలు, ఆర్వోబీలు, ఫ్లై ఓవర్లపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కీలకమైన ఆర్వోబీకి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఇకపై గంటల తరబడి పడిగాపులు కాయాల్సిన పని లేకుండా.. సామర్లకోట రైల్వే గేటు దగ్గర వాహనదారుల నిరీక్షణకు తెర పడనుంది. రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ)కి కేంద్రం సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు భూ సేకరణతో పాటుగా పలు ఇతర అంశాలపై అధికారులు ఫోకస్ పెట్టారు.ప్రతి రోజూ రాజమహేంద్రవరం, కాకినాడ మార్గాల నుంచి వచ్చే వాహనాలు సామర్లకోట మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. ఇన్ని రోజులు ఈ రాకపోకలు సాగించడానికి కష్టాలుపడ్డారు.. ఆర్వోబీ రావడంతో వాహనదారులకు విముక్తి కల్పించడానికి ఆర్వోబీ నిర్మించేందుకు కేంద్రం ఓకే చెప్పింది. గతంలోనే రైల్వే గేటు దగ్గర బ్రిడ్జి నిర్మించాలని ప్రజాప్రతినిధులు కేంద్రాన్ని కోరారు, ప్రతిపాదనలుకూడా పంపారు. కాకినాడ జనసేన పార్టీ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సామర్లకోట ఆర్వోబీ గురించి చర్యలు తీసుకోవాలని ఇటీవల కోరడంతో రైల్వే శాఖ నుంచి సానుకూలత వచ్చింది.ఈ ఆర్వోబీ అందుబాటులోకి వస్తే.. రైల్వే గేటు దగ్గర వాహనదారుల నిరీక్షణకు చెక్ పడుతుందంటున్నారు. ఈ మేరకు ఆర్వోబీ నిర్మించడానికి స్థల సేకరణ చేయాలని, పనులకు సంబంధించి ప్రతిపాదనలు సమర్పించాలని రైల్వే ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. 'గేటు సకాలంలో పడకపోవడం వల్ల సిగ్నల్ వ్యవస్థకు ఇబ్బంది కలిగేది.. ఫలితంగా రైళ్ల రాకపోకలకు సాంకేతిక సమస్యలు ఎదురయ్యేవి. త్వరలో నిర్మించే ఆర్వోబీతో ఈ ఇబ్బందులు తొలగుతాయని' అన్నారు. ఈ ఆర్వోబీ పూర్తి చేస్తే వాహనదారుల కష్టాలు తొలగిపోతాయంటున్నారు.ఈ సామర్లకోట రైల్వే గేటు దగ్గర ప్రజలునిత్యం నరకం అనుభవిస్తున్నారు.. గేటుపడితే చాలు వాహనాలు మొత్తం అక్కడ నిలిచిపోతున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలోనే ఎప్పటి నుంచో ఇక్కడ ఆర్వోబీ నిర్మించాలనే డిమాండ్ వినిపిస్తోంది. మొత్తానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## గిద్దలూరులో ఇన్నర్ ఫైట్

ఒంగోలు : గిద్దలూరులో ఇంత గొడవ జరుగుతున్నా వైసీపీ పెద్దల మౌనం? ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం కేంద్రంగా.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కుండమార్పిడి రాజకీయాలు చేసింది వైసీపీ అధిష్టానం. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబును మార్కా పురం అభ్యర్థిగా ప్రకటించింది. అక్కడితో ఆగక మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డిని.. గిద్దలూరు కేండేట్ గా ప్రకటించింది. ఆయా అభ్యర్థులకు ఇష్టమున్నా లేకున్నా తాంబూలాలిచ్చేశాం తన్నుకు ఛావండంటూ వదిలేసింది. దీంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోయారు ఆయా వర్గాల వారు. చేసేది లేక.. ఆ ఎన్నికల్లో అలా పోటీ చేశారు కూడా.జగన్ అప్లై చేసిన ఈ కుండమార్పిడి ఫార్ములా.. ఇటు గిద్దలూరు, అటు మార్కాపురం రెండు సెగ్మెంట్లలో వర్కవుట్ కాలేదు. ఈ రెండు నియోజకవర్గాల్లో ఘోర పరాజయం పాలైంది వైసీపీ. ఓటమి తర్వాత అన్నా రాంబాబు, నాగార్జున రెడ్డి.. తాము పోటీ చేసిన నియోజకవర్గాలకు పూర్తిగా దూరమయ్యారు. ఈ క్రమంలో ఎన్నికల ముగిసి.. 9 నెలలు దాటుతున్నా.. కార్యకర్తల మంచి చెడ్డ.. పట్టించుకునే నాథులే లేకుండా పోయారని సమాచారం. ఈ మధ్య గిద్దలూరు ఆత్మీయ సమావేశంలో కార్యకర్తలు ఇదే విషయంపై భగ్గుమన్నారు కూడా. అంతే కాదు ప్రస్తుత గిద్దలూరు ఇంచార్జిగా ఉన్న నాగార్జున రెడ్డి మాకు వద్దే వద్దంటూ.. నినాదాలు హోరెత్తించారటగిద్దలూరు వైసీపీ ఇంచార్జిగా తిరిగి మాజీ ఎమ్మెల్యే రాంబాబుకే ఇవ్వాలనీ డిమాండ్ చేశారట. లేకుంటే స్థానిక నేతలకు ఈ బాధ్యత అప్పగించాలని డిమాండ్ చేస్తున్నాయట స్థానిక ఫ్యాను పార్టీ వర్గాలు. నియోజకవర్గంలో లేని, ఉండటానికే ఇష్టపడని.. నేతకు ఈ పోస్టు అప్పగించడంలో అర్థమే లేదని వాపోవడమూ కనిపిస్తోందట. జగన్ అసంబద్ధ నిర్ణయాలతో పార్టీ అడ్రెస్ గల్లంతయ్యే ప్రమాదమూ లేక పోలేదన్న హెచ్చరికలూ అందుతున్నాయట. ఈ దిశగా కొందరు ఓపెన్ గానే మాట్లాడుతున్నట్టు సమాచారం.ఇదిలా ఉంటే నాగార్జున రెడ్డి నిర్వహించిన ఒక సమావేశానికి కొందరు వైసీపీ లీడర్లు హాజరు కాలేదట. నాగార్జున రెడ్డి సైతం వీరిని కావాలనే ఆహ్వానించలేదట. గత ఎన్నికల్లో వైసీపీలోనే ఉంటూ.. టీడీపీ అభ్యర్థి అశోక్ రెడ్డికి వీరు సపోర్ట్ చేశారనీ. అందుకే వీరిని పిలవలేదన్న కామెంట్లు వినిపిస్తున్నాయట. ఎవరికైతే ఆహ్వానాలు అందలేదో.. వారు అధిష్టానానికి ఈ విషయమై ఫిర్యాదు కూడా చేశారట. నాగార్జున రెడ్డి ఒంటెత్తు పోకడల వల్లే వైసీపీ 600 ఓట్ల తేడాతో ఓడిపోవల్సి వచ్చిందని.. తమ కంప్లయింట్ లో వీరు ప్రముఖంగా ప్రస్తావించారట. అందుకే ఆయన్ను తిరిగి మార్కాపురానికి పంపించేయాలని వీరు రాసిన లేఖలు ప్రెజంట్ హాట్ టాపిగ్గా మారాయట.సలే అధికారం లేక ఆపసోపాలు పడుతుంటే.. ఈ గ్రూపు గొడవలేంటని వైసీపీ పెద్దలు తలలు బాదుకుంటున్నారట. ఇటు అన్నా రాంబాబుకు గిద్దలూరులో 15 ఏళ్ల అనుబంధముంది. ఇక గిద్దలూరు నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగానూ గెలిచారు. కాబట్టి.. స్థానిక వైసీపీలోని ఒక వర్గం.. మళ్లీ ఆయనే రావాలని కోరుకుంటున్నారట. తనకు రాజకీయ భవిష్యత్తునిచ్చిన గిద్దలూరులో.. రీ ఎంట్రీ ఇస్తే బాగుంటుందని.. రాంబాబు కూడా అనుకుంటున్నట్టు ఆయన అనుచర వర్గాల సమాచారం. రాంబాబు అయితేనే ఇటు ఆర్థికంగా అటు రాజకీయంగానూ బలమైన నేత గా నిలబడగలరనీ. తమకు అండగానూ ఉండగలరనీ.. వీరు భావించడం వల్లే.. అధిష్టానానికి ఈ దిశగా లేఖలు రాస్తున్నారట.గిద్దలూరు వైసీపీలోని మరో వర్గం మాత్రం.. స్థానిక రెడ్డి నేతలకే ఇంచార్జి బాధ్యతలు అప్పగించాలని కోరుతోందట. ఈ రేసులో.. ఎన్నారై నేత ఐవీ రెడ్డి, కడప వంశీధరరెడ్డి, పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఉన్నారట. ప్రస్తుతానికి వస్తే.. గిద్దలూరు ఇంచార్జీగా ఉన్న నాగార్జున రెడ్డి ఎవరూ చెప్పకుండానే.. మార్కాపురానికి పరిమితమయ్యారట. దీంతో తాము అతీ గతీ లేని అనాథలమయ్యామనీ వాపోతున్నారట ఫ్యాను పార్టీ కార్యకర్తలు. ఐవీ రెడ్డి అయితే గతంలో గిద్దలూరు వైసీపీ బాధ్యతలు చూశారు. దానికి తోడు ఎన్నారై కూడా కావడం.. గిద్దలూరు లోకల్ పర్సన్ అవడంతో.. ఈయనే బెస్ట్ అంటూ.. ఓ వర్గం ఇప్పటికే అధిష్టానానికి సూచిస్తోందట. ఐవీ రెడ్డి సైతం.. పార్టీ అగ్రనాయకత్వం ఇంచార్జి బాధ్యతలు తనకే ఇస్తారని చెప్పుకుంటున్నారట.ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒక్క ఒంగోలు కు తప్ప.. మిగిలిన 11 సెగ్మెంట్లలోనూ అభ్యర్థుల మార్పు చేర్పులు జరిగాయి. ప్రస్తుతం గొడవ గొడవగా ఉన్న గిద్దలూరు నియోజకవర్గాన్ని టచ్ చేస్తే మిగిలిన అన్నిటిలోనూ డిమాండ్లు వెల్లువెత్తుతాయి. దీంతో మొత్తం తారుమారు చేయాల్సి వస్తుందని భయపడుతున్నారట.. వైసీపీ పెద్దలు. అసలే వలసల కారణంగా.. లీడర్లు కరవైన ఈ సిట్యువేషన్లో.. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం మార్చడానికి మీనమేషాలు లెక్కిస్తున్నారట అధిష్టానం పెద్దలు. అందుకే గిద్దలూరులో ఇంత పెద్ద గొడవ జరుగుతున్నా చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారట. దీంతో గిద్దలూరు వైసీపీ కేడర్ కి ఏం చేయాలో పాలు పోవడం లేదని సమాచారం.

### ఎం ఆర్ పి ఎస్ జెండా ఆవిష్కరణ స్థలాన్ని.....

## పరిశీలించి న ఎం ఆర్ పి ఎస్ నాయకులు.

పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 18: అన్నమయ్య జిల్లా పీలేరు నియోజక వర్గం,కె వి పల్లి మండలం గర్నిమిట్ట కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా అభినవ అంబేద్కర్, మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయ కత్వం లో ఎం ఆర్ పి ఎస్ జెండా ఆవిష్కరణ జరుగుతోందని ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రామకృష్ణ మాదిగ స్పష్టం చేశారు. మంగళవారం మహాజన నేత మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పనిచేసే ఎం ఆర్ పి ఎస్ నాయకులు జండా ఉన్న స్థలాన్ని పరిశీలించి స్థానిక రెవిన్యూ, పోలీస్ డిపార్ట్మెంట్ వారితో స్థలం గురించి చర్చించడం జరిగింది.ఎం ఆర్ పి ఎస్ ఉద్యమానికి సంబంద%శీ% లేని కొంత మంది ఎం ఆర్ పి ఎస్ పేరు చెప్పు కుంటూ స్థానిక అధికారులను కలుస్తున్న నేపథ్యం లో అటువంటి వారికి మందకృష్ణ మాదిగ ఎం ఆర్ పి ఎస్ ఉద్యమానికి ఎటువంటి సంబంద%శీ% లేదని, వారు చేసే ఎటువంటి కార్యాచరణ అయినా



బాధ్యత వహించద ని.. అటువంటి వారి పై డిపార్ట్మెంట్ వారు ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకు న్నా మందకృష్ణ మాదిగ నాయకత్వం ఎటువంటి భాధ్యతవహించదని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు పీలేరు నియోజక వర్గం ఇన్చార్జి గండికోట వెంకటేష్,ఎం ఎస్ పి కేవీ పల్లి మండలం ఇన్చార్జి దొడ్డి వెంక టాచలపతి, ఎం ఆర్ పి ఎస్ మండల ఇన్చార్జ్ సందిపోగుల రాము, ఎం ఎస్ పి, ఎం ఆర్ పి ఎస్ నాయకులు ఆదినారా యణ, విజయ విజయ్ భాస్కర, రాజేష్, వెంకటరమణ, ఎం ఈ ఎఫ్ నాయకులు అంజి, శ్రీరాములు, వీరాంజి,యువ నాయకులు భాస్కర, అంజి, పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

### ఎం సీ కుటుంబంలో జరిగే ....

## వైకుంఠ సమారాధనకు భారీగా తరలి రావాలి.

వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 18: వీకోట మండలం మూడు రాష్ట్రాల కూడలి.. వి.కోటకు సమీపంలో ముల్బాగల్ తాలూకా మేల ఆగానిలోని కాంగ్రెస్ పార్టీ నేత కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని మరియు వి కోట పట్టణానికి సమీపంలోనే తమ వ్యాపార సంస్థ లైన విద్యాసంస్థలు, పెట్రోల్ బంకులు నిర్వహిస్తు న్నటు,వంటి ఎంసీ నీలకంఠ గౌడ 2025 మార్చి 10వ తారీఖున ఆకస్మిక మరణం చెందినారని , ఎంసీ నీలకంఠ గౌడ ములభాగం తాలూకాలో లోనే కాకుండా కోలార్ తాలూకా,కే జి ఎఫ్ తాలూకా ఇటు పలమనేరు తాలూకాలో కూడా ఆయన అనేకమంది ప్రజలకు సుపరిచితుడని కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేస్తూ కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలోకి దిగే ప్రతి వ్యక్తికి ఆయన సహాయ సహకారాలు అందించడం ఆయన నైజం అని, అనేక ప్రజాసేవ కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఉంటారని, అలాంటి గొప్ప వ్యక్తి మరణించడంపై వారి కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు, రాజకీయ పార్టీ నాయకులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతికి గురై వారి అంతిమయాత్రలో పాల్గొనడం, జరిగిందని, కావున 2025 మార్చి 20వ తేదీ నాడు ములభాగల్ తాలూకా మేల ఆగాని లో వారి స్వగృహం నందు ఘనంగా వైకుంఠ సమారాధన ఏర్పాటు చేస్తున్నామని, అదే రాత్రి వారి స్వగృహం నందు దాన...వీర...శూర..కర్ణ.. అనే పౌరాణిక నాటకాన్ని డిజిటల్ స్క్రీన్స్ సహకారంతో మంచి అనుభవజ్ఞులైన కళాకారులు మరియు అనుభవజ్ఞు లైన



కళాకారునిలు (స్త్రీలు), తబలా, హార్మోనిస్ట్ తదితర వాయిద్య బృందం చేత అతి వైభవంగా పౌరాణిక నాటకాన్ని ప్రదర్శిస్తామని కావున యావత్ ప్రజానీకం మేలా గాని గ్రామానికి వచ్చి నీలకంఠ గౌడ పెద్దకర్మ పూజలో పాల్గొని ఆయన ఆత్మ శాంతింప చేసి వారి ఆతిథ్యం స్వీకరించి పౌరాణిక నాటకాన్ని తిలకించాలని వీకోట మండలం గెస్తంపల్లి గ్రామానికి చెందిన ఎంసీ రవీంద్ర గౌడ , ఎంసీ సురేంద్ర గౌడ మరియు వారి కుటుంబ సభ్యులు మీడియాకి తెలియజేయడమైనది.

## వైసీపీకి రానున్నదంతా గడ్డుకాలమే

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ లో వైసీపీకి రానున్న కాలమంతా గడ్డుకాలమే. ఎందుకంటే ఇప్పటికే అనేక విషయాలపై విచారణ ప్రారంభించిన ప్రస్తుత ప్రభుత్వం అన్ని విభాగాల్లో జరిగిన అవినీతిపై లోతైన దర్యాప్తు చేయనుంది. అయితే ఆధారాలను స్పష్టంగా సేకరించిన తర్వాత మాత్రమే కేసులు నమోదు చేయనున్నారు. న్యాయస్థానాల్లో వీగిపోకుండా పకడ్బందీగా అగ్రనేతల మెడ చుట్టూ కేసుల ఉచ్చు బిగుసుకునే ఛాన్స్ ఉంది. గత ప్రభుత్వంలో అనుసరించిన లిక్కర్ అమ్మకాలపైనే ఈ ప్రభుత్వం ప్రధానంగా దృష్టి పెట్టింది. లిక్కర్ స్కామ్ లో నిందితులను వరసగా అరెస్ట్ లు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఇందుకోసం ఇప్పటికే ఒక ప్రణాళిక ప్రకారం పోలీసు ఉన్నతాధికారులు విచారణ ప్రారంభించనున్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లిక్కర్ అమ్మకాలను ప్రభుత్వమే జరిపింది. నాసిరకం మద్యాన్ని అధిక ధరకు విక్రయించడం, డిజిటల్ పేమెంట్స్ కు అంగీకరించకపోవడం వంటి అంశాలు ఈ విచారణలో కీలకంగా మారనున్నాయి. ప్రయివేటు సిబ్బందిని లిక్కర్ దుకాణాల్లో నియమించి జరిపిన అమ్మకాల ద్వారా వచ్చిన మొత్తం ఎటు వెళ్లిందన్న దానిపై ఇప్పటికే ఆరా తీస్తున్నారు. ఈ కేసులో ప్రధానంగా ఇటీవల మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పేరును కూడా బయటపెట్టారు. ఆయనలే లిక్కర్ వ్యాపారంలో కీలకంగా వ్యవహరించారని సాయిరెడ్డి ఆరోపించారు. మద్యం కుంభకోణంలో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కీలక పాత్ర పోషించారంటూ సాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలతో



ఇప్పుడు ఈ ఫైలు వేగంగా ముందుకు కదులుతుంది. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి గత ప్రభుత్వంలో ఐటీ సలహాదారుగా పనిచేశారు. అతనే ప్రధాన సూత్రధారి అంటూ సాయిరెడ్డి చేసిన కామెంట్స్ కోణంలో అధికారులు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిసింది. తెర వెనక ఉండి ఆయనే అంతా నడిపించారని, లిక్కర్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఎక్కడకు వెళ్లాయన్నది కసిరెడ్డిని విచారిస్తే ఖచ్చితంగా తెలుస్తుందని పోలీసులు భావిస్తున్నారు. ఇందులో వైసీపీ అగ్రనేతల ప్రమేయం ఉండే అవకాశం ఉందని భావించిన ప్రభుత్వ పెద్దలు కొంత ఆలస్యమయినా పకడ్బందీగా కేసును రూపొందించాలని ఆదేశాలు జరీ చేసినట్లు సమాచారం. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి విదేశాల్లోనూ లిక్కర్ షాపులను నడిపిన అనుభవం ఉందని తెలియడంతో ఆయన గత ప్రభుత్వంలో ఈ స్కాంలో కీలకంగా వ్యవహరించారంటున్నారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు అత్యంత దగ్గరని, ఆప్తుడని కూడా గుర్తించారు. ఈ కోణంలోనే దర్యాప్తు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. కసిరెడ్డి రాజవేఖర్ రెడ్డి దొరికితే మొత్తం వ్యవహారం బయటకు వస్తుందని విచారణ చేస్తున్న అధికారులు భావిస్తున్నారు. కసిరెడ్డి కోసం ఇప్పటికే వేట ప్రారంభమయిందని చెబుతున్నారు. ఆయన దొరికిన వెంటనే మద్యం కేసులో కీలక నేతలను కొందరిని అదుపులోకి తీసుకుని విచారణ చేసే అవకాశముందని కూడా అధికార వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. డిస్టలరీలు, మద్యం అమ్మకాలు, నాసిరకం మద్యం వంటి అంశాలపై ఇప్పటికే కొంత మేరకు ఆధారాలను సేకరించిన అధికారులు స్పష్టమైన సాక్షాధారాల కోసం ప్రయత్నిస్తున్నారు. అవి లభించినట్లే ఊహించని పరిణామాలు ఏపీలో జరిగే అవకాశముందని చెబుతున్నారు.

## ఏపీ సర్కార్ బంపర్ ఆఫర్

### పేదల పట్టాల కోసం జీవో 30

విజయవాడ : భుత్వ స్థలాలలో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జీవో నెంబర్ 30ను విడుదల చేసింది. పట్టాలు కావాలనుకుంటే గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. అలా దరఖాస్తు చేసుకున్నవారికి అధికారుల పరిశీలన తరువాత పట్టా ఇస్తారు.2019 అక్టోబర్ 15 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో బీపీఎల్‌కు దిగువన ఉన్న కుటుంబాలు అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చింది. జిల్లా కలెక్టర్లు తహసీల్దార్లకు ఆదేశాలు ఇచ్చారు. తహసీల్దార్లు వీఆర్వోలతో అభ్యంతరం లేని ఆక్రమణలపై పరిశీలన చేయిస్తున్నారు. అలాగే తహసీల్దార్లు వీఆర్వోలు, గ్రామ, వార్డు సర్వేయర్లతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఆక్రమించుకున్న ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న ఇళ్లలో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న కుటుంబాలను అధికారులు గుర్తిస్తున్నారు. అనంతరం నిబంధనల ప్రకారం అర్హులకు ఇళ్ల స్థలాలకు అధికారికంగా కన్వేయన్స్ డీడ్ మంజూరుకు సిద్ధం చేస్తున్నారు.

### భోగాపురం

## ఎయిర్ పోర్టులో అపశృతి

విజయనగరం : విజయనగరం జిల్లాలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనుల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. నిర్మాణ పనుల్లో ప్రమాద ఘటనలో ఓ వ్యక్తి చనిపోయాడు. భోగాపురం విమానాశ్రయం లోపల రహదారుల నిర్మాణం చేపడుతున్నారు. అయితే రోడ్ల నిర్మాణానికి బండరాళ్లు అడ్డుగా రావటంతో వాటిని తొలగించే పనులు చేపట్టారు. అందులో భాగంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం లోపలి ప్రాంతంలో బండరాళ్లను బాంబులు పెట్టి పేల్చేందుకు ప్రయత్నించారు. అయితే ఈ సమయంలో ఒక్కసారిగా బ్లాస్టింగ్ జరగటంతో రామచంద్రపేటకు చెందిన బోర కొత్తయ్య అనే వ్యక్తి చనిపోయాడు. ఘటనలో బోర కొత్తయ్యకు తీవ్ర గాయాలు కాగా.. ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు.మరోవైపు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 2026 జూన్ నాటికి అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే భోగాపురం ఎయిర్‌పోర్టుకు అనుసంధానం చేస్తూ 15 రహదారుల నిర్మాణానికి అధికారులు ప్రతిపాదించారు. ఈ విషయాన్ని వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని.. వీఎంఆర్డీఏ పరిధిలోని అన్ని నియోకజవర్గాల్లోనూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు. ప్రతిపాదించిన 15 రహదారుల్లో ఇప్పటికే మారికవలస రహదారి నిర్మాణం పూర్తైందని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ వెల్లడించారు. వచ్చే ఏడాది జూన్ నాటికి మిగతా వాటిని పూర్తిచేస్తామన్నారు.భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 2200 ఎకరాలలో నిర్మిస్తున్నారు. మూడు దశల్లో ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు చేపడుతున్నారు. మొదటి దశలో ఏడాదికి 60 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేలా నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రెండో దశలో ఈ సంఖ్యను రెట్టింపు చేయనున్నారు. ఇక మూడో దశలో మరో 60 లక్షల మంది ప్రయాణికులు అంటే.. ఏడాదికి కోటీ 80 లక్షల మంది రాకపోకలు సాగించేలా ఎయిర్‌పోర్టు సామర్థ్యాన్ని పెంచనున్నారు. రూ.4592 కోట్లతో మొదటి విడత పనులు చేస్తున్నారు. 2023 మే నెలలో ఈ పనులకు శంకుస్థాపన జరగ్గా.. వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేసేలా కేంద్ర పౌర విమానయాన శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది.

### గుంటూరు వైసీపీలో...

## ప్రత్యేక కుంపట్లు

గుంటూరు : కావటి తప్పుకోవడంతో మిగిలిన వైసీపీ లీడర్లలో అయోమయంగుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా కావటి మనోహర్ నాయుడు రాజీనామా చేశారు.. కలెక్టర్ కి తన రిజైన్ లెటర్ పంపించారు మనోహర్ నాయుడు. ప్రస్తుతం కావటి రాజీనామా వ్యవహారం గుంటూరు రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కావటి కార్పొరేషన్‌లో తనకు తీవ్ర అవమానం ఎదురవుతోందని.. వాపోయారు. ఈ అవమానాలు, నిందలు, పరాభవాలను ఎదుర్కొనే ఆత్మస్థైర్యం తనకు లేదని అన్నారు. తాను ఎదుర్కొన్న అవమానాలు, పరాభవాలు గతంలో ఏ మేయర్ గానీ, ఏ ఛైర్మన్ గానీ చూసి ఉండరని చెప్పుకొచ్చారు.ఫ్యూచర్ లో ఇలాంటి పరిస్థితి మరెవరికీ రాకూడదని తాను కోరుకుంటున్నట్టు చెప్పారు కావటి. పార్టీ మార్పు పైనా క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోన్న పరిస్థితుల్లో తాను జగన్ తోనే ఉన్నట్టుగా చెప్పుకొచ్చారు.ఇవన్నీ ఇలా ఉంటే.. కావటి ఈ నిర్ణయం తీస్కోవడం వెనక అసలు సమస్యేంటని చూస్తే.. 2021లో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ పార్టీ నుంచి కావటి మనోహర్ నాయుడు మేయర్ గా ఎన్నికైన సంగతీ తెలిసిందే. ఇంకో ఏడాది పాటు పదవిలో కొనసాగాల్సి ఉంది కావటి మనోహర్ నాయుడు. ఈలోపే ఆయన తన పదవి నుంచి తప్పుకోవడంలో అసలు కారణం.. స్టాండింగ్ కమిటీ వ్యవహారశైలిగా చెప్పుకుంటున్నారు. కొందరు వైసీపీ కార్పొరేటర్లు.. టీడీపీ, జనసేన తీర్థం పుచ్చుకోవడం వల్ల.. కమిటీ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు ఆ రెండు పార్టీలకే దక్కాయి. ఈ కమిటీకి మేయరే ఛైర్మన్ గా వ్యవహరిస్తున్నా.. ఆయనకు తగిన సమాచారమివ్వడం లేదని సమాచారం. ఇందులో మనోహర్ నాయుడిపై అవిశ్వాసం సైతం పెట్టే అవకాశాలు కనిపిస్తున్నట్టు చెబుతున్నారు. స్టాండింగ్ కమిటీలో వైసీపీకి మెజార్టీ లేక పోవడం వల్ల.. ఈ తీర్మానం కూటమి నెగ్గడం ఒక లాంఛనంగా భావిస్తున్నారు. అందుకే కావటి ఇలా అర్థాంతరంగా ఎవరికీ చెప్పకుండానే రిజైన్ చేసినట్టు అంచనా వేస్తున్నారు.మేయర్ గా కావటి మనోహర్ నాయుడు రాజీనామా ప్రకటన ఇటు వైసిపి వర్గాల్లోనే కాదు.. అటు టిడిపి నేతల్లోనూ షాకింగా మారిందట. ఈ హఠాత్ పరిణామానికి ప్రత్యర్థి వర్గాల్లోనూ చర్చకు తెరలేపిందట. ప్రస్తుతం నడుస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగంలో.. తనకు కనీస ప్రోటోకాల్ ఇవ్వడం లేదనీ. ఆఫీసు సిబ్బంది ఎప్పుడు వస్తారో రారో కూడా తెలియని గందరగోళ పరిస్థితుల్లోనే తాను రిజైన్ చేస్తున్నట్టు చెబుతున్నారాయన.అయితే ఇలాంటి చిన్న చిన్న విషయాలకే రాజీనామా చేయాల్సిన అవసరమేంటన్నది ఇప్పుడో ప్రశ్నగా మారింది. కనీసం తన సొంత పార్టీ లీడర్లతో కూడా ఆయన సంప్రదింపులు జరిపినట్టే కనిపించడం లేదని అంటున్నారు. జిల్లా అధ్యక్షుడు అంబటి తో కూడా చెప్పినట్టు లేదని చెబుతున్నారు. ఇదెక్కడి విడ్డూరమో అర్థం కావడం లేదని వాపోతున్నారట సగటు గుంటూరు వైసీపీ కార్యకర్త.మేయర్ రాజీనామా పూర్తి వ్యక్తిగతంగా కనిపిస్తోందనీ ఒక అంచనాకు వస్తున్నారు. ఇటు మేయర్ రాజీనామా ప్రకటన వెనక కూటమి నేతల మైండ్ గేమ్ కూడా ఉందని అంటున్నారు. ఈ మేరకు వీరు సక్సెస్ అయినట్టుగానూ భావిస్తున్నారు. మేయర్ పీఠంపై ఇప్పటికే కూటమి నేతల్లో కొందరికి కుతూహలం పెరిగినట్టు సమాచారం. మెజార్టీ జఅఖ కార్పొరేటర్లు కూటమిలోకి రప్పించేందుకు ఓ సీనియర్ కార్పొరేటర్ పెద్ద ఎత్తున ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ విషయం తెలియడంతోనే మేయర్ ముందుగా రాజీనామా ప్రకటన చేశారనీ లెక్కిస్తున్నారు. దీంతో కొత్త మేయర్ ఎన్నిక నల్లేరు పై నడకేనని ఫీలవుతోందట సదరు కూటమి నేత వర్గం.ఇటు కూటమి టచ్ లో ఉన్న వైసీపీ లీడర్ల సంగతి అలా ఉంచితే.. పార్టీనే నమ్ముకున్న వారి పరిస్థితేంటన్నది అయోమయంగా మారిందట. తమకెంతో కావలిగా ఉంటాడని భావించిన మనోహర్ నాయుడు.. ఇలా చేతులెత్తేడం ఏమీ బాగోలేదని లోలోన కుమిలిపోతున్నారట. ఆయన భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందో లేదో తెలీదు కానీ తమ పరిస్థితి మాత్రం కుడితిలో పడ్డ ఎలుకలా తయారైందని వాపోతున్నారట.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036